క్లుప్తంగా

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



మల్దకల్: మండలంలోని ఎల్కూరు జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి గణేష్ అండర్–14వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నట్లు పాఠశాల జీహెచ్ఎం బీకే రమేష్, పీఈటీ రజినీకాంత్‌లు తెలిపారు. 13న నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో బెస్ట్ షూటర్‌గా ఎంపికైనట్లు పేర్కొన్నారు. మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో 16న జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో గణేష్ పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆఫ్రోజ్, రవికిరణ్, భరత్‌కుమార్, రవీందర్, వెంకట్రాములు, గణేష్ తదితరులు అభినందించారు.

బంగారు ముక్కు పుడక బహూకరణ



గట్టు: గట్టులోని అంబాభవానీ మాత అమ్మవారికి శుక్రవారం బంగారం ముక్కు పుడకను భక్తులు అందజేశారు. గట్టుకు చెందిన కాటేగార్ సుగుణాబాయ్ కుమారులు రామలింగం, లక్ష్మీనారాయణలు ముక్కు పుడక బహూకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌కే సమాజ్ అధ్యక్షుడు కేపీ అంబుసా, సంఘ సభ్యులు ఈరన్న, చంద్రమోహన్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

అయిజ: మరమ్మత్తుల కారణంగా అయిజ, రాజోళి, వడ్డెపల్లి మండలాల్లో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునున్నట్లు ఏడీఈ నీలి గోవిందు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వెంకటాపురం ఫీడర్ విద్యుత్ తీగలకు తాకుచున్న చెట్ల కొమ్మలు తొలగించేందుకు వెంకటాపురంలోని 33 కేవీ ఫీడర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సరఫరాను నిలిపివేస్తున్నటుల తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని ఏడీఈ కోరారు.

అయిజ: మరమ్మత్తుల కారణంగా అయిజ, రాజోళి, వడ్డెపల్లి మండలాల్లో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునున్నట్లు ఏడీఈ నీలి గోవిందు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వెంకటాపురం ఫీడర్ విద్యుత్ తీగలకు తాకుచున్న చెట్ల కొమ్మలు తొలగించేందుకు వెంకటాపురంలోని 33 కేవీ ఫీడర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సరఫరాను నిలిపివేస్తున్నటుల తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని ఏడీఈ కోరారు.

గ్రూప్‌–4 ఉద్యోగానికి ఎంపిక



గట్టు: గ్రూప్‌–4 పరీక్షలో గట్టు గ్రామానికి చెందిన లైన్‌మెన్ బొజ్జయ్య కుమారుడు రాజ్‌కుమార్ సత్తా చాటాడు. కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించాడు. గట్టు ఇన్‌చార్జి ఎంపీడీఓ చెన్నయ్య కుమార్తె ప్రశాంతి గ్రూప్‌–4లో సత్తా చాటి జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికైంది. ఈ సందర్భంగా పలువురు వారిని అభినందించారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఐరన్ షాపు దగ్ధం



ఎర్రవల్లి: షార్ట్ సర్క్యూట్‌తో ఐరన్ షాపు దగ్ధమైన ఘటన మండల పరిధిలోని కొండేరు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చాకలి సత్యమ్మ, బీచుపల్లి దంపతులు ఐరన్ షాపు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి షాపులో షాట్ సర్క్యూట్ కావడంతో షాపుతో సహా సామాగ్రి పూర్తిగా దగ్ధమైంది. దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న బాధిత కుటుంబాన్ని పలువురు నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కులవృత్తి చేసుకొని జీవనం సాగిస్తున్న బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కమనీయం.. కార్తీక దీపోత్సవం



అయిజ శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మల్దకల్: ఆదిశిలా క్షేత్రం స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం పౌర్ణమిని పురస్కరించుకుని కళ్యాణ మండపంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారి కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. వేద పండితులు రమేషాచారి, మధుసూదనాచారి, రవిచారి, నాగరాజు శర్మ ఉత్సవ మూర్తులను ఆలయం చుట్టూ ఊరేగించారు. అనంతరం కళ్యాణం జరిపించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈఓ సత్యచంద్రారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, బాబురావు, పద్మారెడ్డి, వీరారెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అయిజ: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మండలంలోని ఉత్తనూరులో ధన్వంతరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కళ్యాణాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా వేదమంత్రాలు పటిస్తూ కన్నుల పండువగా జరిపించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను రథంపై ఊరేగించారు. కళ్యాణానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మానవపాడు: మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెన్నిపాడు గ్రామంలో శ్రీ చెన్నకేశవస్వామికి జ్ఞానేశ్వర్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శాంతినగర్: కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా వడ్డేపల్లి మున్సిపాలిటీ, మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళ గౌరి నోములు, సత్యనారాయణస్వామి వ్రతాలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉసిరి కాయలపై కార్తీక దీపాలు వెలిగించి శివపార్వతులకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో గో ప్రచారక్ ఆధ్వర్యంలో గోమాతకు గ్రాసం తినిపించి పూజలు చేశారు.

ధరూరు: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మండల పరిధిలోని కోతులగిద్ద గ్రామానికి చెందిన భక్తులు ర్యాలంపాడు రిజర్వాయర్ వద్ద కార్తీక దీపాలు వెలిగించారు. అరణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రిజర్వాయర్‌లో దీపాలు వెలిగించారు.

ఉండవెల్లి: మండలంలోని ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు తెల్లవారుజాము నుంచే కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. మండల కేంద్రంలోని మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శివపార్వతులను పల్లకిలో ఊరేగించారు. అనంతరం అన్నదాన చేశారు. రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక దీపాలతో ప్రత్యేక పూజలు చేశారు.

కేటీదొడ్డి: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మండల కేంద్రం, వివిధ గ్రామాల్లో మహిళలు శుక్రవారం తులసి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. తులసి మొక్కకు ప్రదక్షిణ చేస్తే భూ ప్రదక్షిణ చేసినంత పుణ్యమని భక్తుల ప్రగాఢ నమ్మకం తెలిపారు. వేకువ జామునుంచే శివాలయంలోని దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు.

గట్టు: కార్తీక పౌర్ణమి సందర్భంగా గట్టులో శుక్రవారం కార్తీక దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంత బజారులోని భవానీ మాత ఆలయంలో కార్తీక దీపోత్సవాన్ని కన్నుల పండువగా చేశారు. ఎస్ఎస్‌కే సమాజ్ ఆధ్వర్యంలో లక్ష దీపాలు వెలిగించారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌కే సమాజ్ అధ్యక్షుడు పెద్ద అంబుసా, సభ్యులు ఈరన్న, వెంకటేష్, శ్రీనివాసులు, చంద్రమోహన్, గోవిందు, వినోద్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

బీచుపల్లిలో కిక్కిరిసిన ఆలయాలు



అభయాంజనేయ ఆలయంలో క్యూలో నిల్చున్న భక్తులు

ఎర్రవల్లి: బీచుపల్లి పుణ్య క్షేత్రంలోని పలు ఆలయాలు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం భక్తులతో కిక్కిరిసాయి. ఈ సందర్భంగా ఆలయ చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో బీచుపల్లికి చేరుకుని పవిత్ర కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం శివాలయం, కోదండరామస్వామి ఆలయంతో పాటు అభయాంజనేయస్వామి వార్లను దర్శించుకున్నారు. కృష్ణానది వద్ద కార్తీక దీపాలు వెలిగించి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.



ఉత్తనూరులో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



కేటిదొడ్డిలో పూజలు చేస్తున్న మహిళలు



గట్టు భవానీ ఆలయంలో కార్తీక పూజలు

పింఛన్ పెంచకపోతే పోరాటమే



ధర్నా చేస్తున్న దివ్యాంగులు, ప్రజా సంఘాల నాయకులు

శాంతినగర్: దివ్యాంగుల పింఛన్ రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచకపోతే పోరాటం చేస్తామని దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు కృష్ణ అన్నారు. వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్‌లో అంబేద్కర్ చౌరస్తాలో వీహెచ్‌పీఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం దివ్యాంగులు ధర్నా చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ధర్నా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం వడ్డేపల్లి అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతు.. ఎన్నికల సమయంలో పింఛన్ రూ.6 వేలు చేస్తామని ఏడాది కావస్తున్నా పింఛన్ పెంచలేదన్నారు. వెంటనే పింఛన్ పెంచాలని లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొంకల భీమన్న మాదిగ, ఏసేపు, రాజశేఖర్, నవీన్, రవిచంద్ర, దివ్యాంగుల సంఘం నాయకులు చక్రవర్తి, కృష్ణారావు, రాఘవేంద్ర, రామకృష్ణ, ఆంజనేయులు, రాజు, పరుశరాముడు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లు అందజేత



సెల్‌ఫోన్ అందజేస్తున్న ఎస్ఐ షుకూర్

ధరూరు : వివిధ సందర్భాల్లో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు వారి ఫిర్యాదు మేరకు ఎస్ఐ షుకూర్ సీఈఐఆర్ వెబ్ పోర్టల్ ద్వారా కనిపెట్టి బాధితులకు శుక్రవారం అందజేసినట్లు తెలిపారు. దొంగలపై జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానితులు, సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

ఉత్సాహంగా సందెరాళ్ల పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న హనుమంతు నాయుడు

గట్టు: మండల పరిధిలోని తారాపురం గ్రామంలో మారెమ్మమవ్వ జాతర సందర్భంగా శుక్రవారం సందెరాళ్ల పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాలకు చెందిన ఔత్సాహికులు తరలి వచ్చారు. సందేరాళ్ల పోటీల్లో మొదటి బహుమతి రూ.6,016 కర్ణాటక మలబాద్‌కు చెందిన నిజాం దక్కించుకోగా, ద్వితీయ బహుమతి రూ.4,016 కుక్కనూర్‌కు చెందిన అంపయ్య, తృతీయ బహుమతి రూ.3016 యల్లందొడ్డి గ్రామానికి చెందిన రాముడు, నాలుగో బహుమతి రూ.2016లు బల్గెరకు చెందిన హనుమంతు దక్కించుకున్నారు. విజేతలకు బీఆర్ఎస్ నేత బల్గెర హనుమంతునాయుడు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు, తారాపురం శివప్ప, రామునాయుడు, విష్ణువర్ధన్ యల్లందొడ్డి రాజు, గొల్ల తిమ్మప్ప, నర్సిరెడ్డి, రవిగౌడ్, మహేష్, కడియాల నర్సింహులు, కావలి రాముడు తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం



సభ్యత్వాలు నమోదు చేస్తున్న శ్రీహర్ష

ధరూరు: మహిళలను అన్ని రంగాల్లో బలోపేతం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు డీఆర్ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మహిళా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కార్యకర్తలతో కలిసి ఆయన ప్రారంభించారు. మహిళలు అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వ ఎప్పుడూ కట్టుబడి ఉందన్నారు. పార్టీ బలోపేతకం కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో రాములు, శ్రీనివాసులు, మాజ్, పరుశరాం, మహబూబ్, గోసి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి.. కేసు నమోదు

శాంతినగర్: బాకీ డబ్బులు అడగడానికి వెళ్లిన వ్యక్తిపై దాడికి పాల్పడి గాయపరిచిన అతనిపై కేసు నమోదైన సంఘటన వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ సంతోష్, బాధితుడి తమ్ముడు వివరాలు.. రామాపురం గ్రామానికి చెందిన కృష్ణజడ మద్దిలేటి అదే గ్రామానికి చెందిన భాస్కర్‌కు రూ.2 వేలు అప్పు ఇచ్చాడు. గురువారం మధ్యాహ్నం డబ్బుల విషయమై భాస్కర్‌ను అడిగాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుని ఘర్షణ పడ్డారు. ఈ క్రమంలో భాస్కర్ మద్దిలేటి మిషన్ భగీరథ కులాయి పైప్‌తో తల వెనుక భాగంలో కొట్టాడు. దీంతో మద్దిలేటి తలకు గాయమైంది. మద్దిలేటి తమ్ముడు కృష్ణజడ రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

నటుడు కృష్ణకు ఘన నివాళి

వనపర్తిటౌన్: తెలుగు సినీ చరిత్రలో విలక్షణ నటుడుగా ఏ పాత్రలోనైన ఒదిగిపోయిన నట సార్వభౌముడు సూపర్ స్టార్ కృష్ణకు ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుంటి ప్రవీణ్‌సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కృష్ణ 2వ వర్ధంతిని శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌చౌక్‌లో కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువజన అధ్యక్షుడు ధీరజ్, గౌరవాధ్యక్షుడు మల్లికార్జున్, ప్రతినిధులు రఘు, జ్ఞాని, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జన జయప్రదం చేయండి



అమరచింత: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1న హైదరాబాద్‌లో జరిగే మాల ల సింహగర్జన కార్యక్రమంలో వేలాదిగా మాలలు పాల్గొని జయప్రదం చేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మాందారి భోజరాజు కోరారు. మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం మాలల సింహగర్జన పోస్టర్‌ను విడుదల చేశారు. డిసెంబర్ 1న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లోఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం మాలల జేఏసీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా వీద విష్ణువర్ధన్, ఉపాధ్యక్షుడిగా వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శిగా అల్లనూరు రామస్వామి. గౌరవ సలహాదారుగా రామ్మూర్తి కోశాధికారిగా భార్గవ్, కార్యదర్శులుగాశేఖర్, రమేష్‌లను ఎన్నుకున్నారు. సమావేశంలో వెంకటస్వామి పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ప్రయాణం



పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్తున్న వాహనం

మల్దకల్: గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను చేరవేస్తూ ప్రజల ప్రాణాలతో ప్రైవేటు వాహన దారులు ప్రమాదాలకు గురిచేస్తున్నారు. ప్రతి నిత్యం కర్ణాటకలోని వివిధ ప్రాంతాల నుంచి మల్దకల్ మండలంలోని వివిధ గ్రామాలకు కూలీలను ఎక్కించుకుని కూలీ పనుల నిమిత్తం వస్తున్నారు. ఒక్కో వాహనంలో దాదాపు 20 నుంచి 40మందికి పైగా ప్రయాణికులను చేరవేస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు ప్రైవేటు వాహన దారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. కర్నూల్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో సీఎం సహాయ నిధి ద్వార మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే శుక్రవారం అందజేశారు. అలంపూర్ పట్టణానికి చెందిన విమలమ్మకు రూ. 54 వేలు, వడ్డేపల్లి మండలం శాంతినగర్‌కు చెందిన మహ్మద్‌లాల్ బీకి రూ. 49,500, మానవపాడు మండల కేంద్రానికి చెందిన అయ్యన్నకు రూ.15 వేలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో నాగేశ్వర్ రెడ్డి, శేషిరెడ్డి, కిషోర్, సాయిచరణ్ రెడ్డి, రఘు రెడ్డి, పరుశరాముడు, భరత్, మాణిక్యారెడ్డి, చిన్న నారయణ, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రానికి ప్రహరీ నిర్మించాలి



బిజ్వారం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం

మల్దకల్: మండలంలోని బిజ్వారం ఉన్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రానికి ప్రహరీ నిర్మించాలని గ్రామస్తులు, వైద్య సిబ్బంది కోరుతున్నారు. ప్రహరీ లేక ఆవరణ మొత్తం అపరిశుభ్రంగా పశువులు సంచరిస్తూ అధ్వానంగా మారిందన్నారు. దీంతో ఆస్పత్రికి వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు బిజ్వారం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రానికి ప్రహరీకి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

క్రమశిక్షణే పురోగతికి మార్గం



ప్రదర్శనలతో అలరిస్తున్న విద్యార్థులు

అలంపూర్: అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రి ఆరంభమైన వేడుకలు మధ్యరాత్రి వరకు కొనసాగినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉపాధ్యాయులు జ్యోతి ప్రజ్వలన చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించారు. అదే విధంగా పాఠశాల వ్యవస్థాపకురాలు కళ్యాణమ్మ జన్మదినం కావడంతో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థుల గీతాలాపన, సాంప్రదాయ నృత్యాలు వివిధ నాటక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ నాగలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణే దేశ పురోగతికి మార్గమన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందిని పాఠశాల డైరెక్టర్ రవిప్రకాష్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వ్రత గ్రంథం ఆవిష్కరణ



గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న నాగేశ్వరచారి

గద్వాల: విద్వగద్వాల సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో శ్రీసత్యనారాయణ స్వామి వ్రతపూజ విధి గ్రంథాన్ని వారణాసి నాగేశ్వరచారి ఆవిష్కరించారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని శ్రీభూలక్ష్మీ చెన్నకేశవ స్వామి కోటలో జరిగిన కార్యక్రమంలో గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బోరవెల్లి పవన్‌కుమార్, రాజేశ్, సుధాకర్, ప్రకాష్, వగ్గునాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల విస్తరణ త్వరగా పూర్తి చేయాలి



మాట్లాడుతున్న పుట్ట ఆంజనేయులు

వనపర్తి రూరల్: వనపర్తి పట్టణంలో రోడ్ల విస్తరణలో భాగంగా ఇండ్లు, షాపులు కోల్పోయిన వారందరికి నష్ట పరిహారం చెల్లించి, రోడ్ల విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. ఆయన శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 10, 11 తేదీల్లో వీపనగండ్ల మండలంలో నిర్వహించిన సీపీఎం 3వ మహాసభలలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కమిటీని, ఆమోదించిన 18 తీర్మానాల వివరాలు వెల్లడించారు. నూతన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా పుట్ట ఆంజనేయులు, ఎండీ జబ్బార్, డి బాల్‌రెడ్డి, జీఎస్ గోపి, ఏ లక్ష్మి, ఎం రాజు, జిల్లా కమిటీ సభ్యులుగా మేకల ఆంజనేయులు, మహబూబ్ బాషా, ఎస్ రాజు, బి వెంకటేష్, ఆర్ ఎస్ రమేష్, ఎం కృష్ణయ్య, బాల్యనాయక్, పరమేశ్వరచారి, జి వెంకటయ్య, వెంకట్‌రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. పలు సమస్యలపై తీర్మానాలు చేసినట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

మహనీయులను గుర్తుంచుకోవాలి



గురునాననక్, బాలకృష్ణయ్య, బిర్సాముండాకు నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

వనపర్తిటౌన్: బడుగుల బాంధవుడు బాలకృష్ణయ్య, ఆదివాసీల ఆశాజ్యోతి బిర్సాముండా, విశ్వమెరిగిన గురువు గురునానక్ అని ప్రజావాగ్గేయకారుడు, మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర కన్వీనర్ రాజారాంప్రకాశ్ అన్నారు. శుక్రవారం మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో డాక్టర్ బాలకృష్ణయ్య, బిర్సాముండా, గురునానక్ జయంతి వేడుకల సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజారాంప్రకాశ్ మాట్లాడుతూ గురునానక్ 534, బాలకృష్ణయ్య శత జయంతి, గిరిజన తొలి పోరాట యోధుడు బిర్సాముండా 149వ, జయంతులు ఒకే రోజు కలిసి రావడం నవంబర్ 15 ప్రత్యేకత అని పేర్కొన్నారు. గురునానక్ కులవ్యవస్థను వ్యతిరేకించాడని, గురువు గ్రంధ పవిత్రతకు రూప కల్పన చేశాడని గుర్తు చేశారు. భారతీయ ఆదివాసీ బిర్సాముండా పోరాట పటిమ నేటికి స్ఫూర్తిదాయకమన్నారు. బీహార్, జార్ఖండ్‌లో ముండా రాజ్యాస్థాపనకు విశేషంగా కృషి చేశాడన్నారు. ప్రజల వైద్యుడిగా పేరొంది, నిస్వార్థ సేవలు చేసిన డాక్టర్ బాలకృష్ణయ్య వనపర్తి ప్రాంతం వారు కావడం తెలంగాణ సమాజానికి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో బి.గిరి రాజాచారి, నాయకంటి నరసింహశర్మ, గంధం నాగరాజు, పరేశ్వరాచారి, బాలేమియా, గంధం గట్టయ్య, శివశంకర్, వెంకటయ్య, వెంకటేష్, బక్కన్న, నరసింహ, కురుమూర్తి, వెంకటస్వామి, ప్రతాప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.